# సాంఘిక శాస్త్ర బోధనా సోపానాలు

సోపానం 1 — కీలక ప్రశ్నల ఆధారంగా మేధోమథనం

సోపానం 2 — విషయావగాహన కోసం కృత్యాల నిర్వహణ

సోపానం 3 — సమకాలీన అంశాలపై ప్రతిస్పందన - ప్రశ్నించడం

సోపానం 4 — పాఠ్యాంశాన్ని చదవడం, ప్రశ్నించడం, ప్రతిస్పందించడ

సోపానం 5 — విషయావగాహన - సమాచార నైపుణ్యాలు, సమకాలీన అంశాలపై ప్రతిస్పందన

సోపానం 6 — ప్రాజెక్టుపని, పట నైపుణ్యాలు, ప్రశంస

సోపానం 7 — మైండ్ మ్యాపింగ్, పాఠానికి చెందిన ప్రశ్నలు రాయడం.

సోపానం 8 — సామర్థ్యాల వారీగా పిల్లల ప్రగతి నమోదు

## 1. కీలక ప్రశ్నల ఆధారంగా మేధోమధనం:

ఉపాధ్యాయుడు విద్యార్థి యొక్క గత అనుభవాలను ఆధారంగా చేసుకొని ప్రస్తుత పాఠ్యాంశ అభ్యసనానికి అనువైన వాతావరణం కల్పించాలి. ఇందుకోసం ఉపాధ్యాయుడు ఏదేని సందర్భాన్ని గానీ, సన్నివేశాన్ని గానీ, సమకాలీన సంఘటనలను గుర్తించి గానీ, పిల్లలను ప్రశ్నించడం ద్వారా పాఠ్యాంశ అభ్యసనకు సంసిద్ధులను చేయడం, పిల్లలను ఆలోచింపజేయడం జరుగుతుంది. పూర్వజ్ఞానం లేని అంశాలకు ఉపాధ్యాయుడే జ్ఞానాన్ని నిర్మించాల్సి ఉంటుంది. ఉపాధ్యాయులు ఏ విషయంలో అయినా జ్ఞాన నిర్మాణం చేయించాలన్నా దానికి చెందిన, పూర్వ భావనల గురించి పరిశీలించి నిర్ధారించిన తర్వాతనే అభ్యసన కార్యక్రమాలను నిర్వహించాలి. విద్యార్థుల స్పందనను నల్లబల్లపై వ్రాసి సరైన వాటిని గుర్తించిన తర్వాతనే అభ్యసన కార్యక్రమాలను నిర్వహించాలి. విద్యార్థుల స్పందనను నల్లబల్లపై వ్రాసి సరైన వాటిని గుర్తించి చర్చించడం.

## 2. విషయావగాహన కోసం కృత్యాల నిర్వహణ:

ఉపాధ్యాయుడు పాఠ్యాంశంలోని కీలక భావనలను గుర్తించి, అవగాహన కల్పించడానికి వివిధ బోధనాభ్యసన కృత్యాలు నిర్వహిస్తాడు. ఈ క్రింది కొన్ని కృత్యాలను పరిశీలించండి.

1. మేథోమథనం లేదా మేథో పటం (మైండ్ మ్యాపింగ్, బ్రెయిన్ స్టార్మింగ్)

2. నాటకీకరణ లేదా ఏకపాత్ర అభినయం

3. గ్రూపు - చర్చ

4. ప్రాజెక్టు పని

5. పట్టికల పరిశీలన మొదలైనవి.

పై కృత్యాల ఆధారంగా ఉపాధ్యాయుడు పాఠ్యాంశంలోని కీలక భావనలపై అవగాహన కల్పిస్తాడు.

## 3. పాఠ్యాంశాన్ని చదవడం, ప్రశ్నించడం, ప్రతిస్పందించడం:

విద్యార్థులందరు పాఠాన్ని వ్యక్తిగతంగా చదవాలి. విద్యార్థులు పాఠానికి సంబంధించి ప్రశ్నలు అడగడం, ఇతర విద్యార్థులచే అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పించడం చేయాలి. అలాగే ఉపాధ్యాయుడు విద్యార్థులు ప్రశ్నలు అడగడం కొరకు, విద్యార్థులే సమాధానాలు చెప్పేటట్లు ప్రోత్సహించాలి. విద్యార్థులు సమాధానాలు చెప్పని ప్రశ్నలకు ఉపాధ్యాయుడు సమాధానాలు ఇవ్వాలి.

## 4. సమకాలీన అంశాలపై ప్రతిస్పందన:

పాఠానికి చెందిన సామాజిక, రాజకీయ, ఆరిక సమకాలీన అంశాల గురించి ప్రశ్నించడం, అనుబంధ అంశాల గురించి మాట్లాడించడం, ప్రశ్నించడం చేయాలి. అలాగే విద్యార్థుల ప్రతిస్పందనలను చెప్పించాలి.

పై నాలుగు సోపానాలు ప్రతి పీరియడ్‌లో వచ్చేటట్లు చూడాలి. ఉదాహరణకు ఆదిమానవులు అనే పాఠంలో ఆహార సేకరణ మరియు వేట వరకు పాఠం చెబితే వాటిలో నాలుగు సోపానాలు రావాలి.

## 5. విషయావగాహన, సమాచార నైపుణ్యాలు, సమకాలీన అంశాలపై ప్రతిస్పందన:

అభ్యసనాన్ని మెరుగుపరుచుకోవడం ఎలా? లో భాగంగా విషయావగాహనలో కారణాలు చెప్పడం, వివరించడం, పోలికలు, భేదాలు చెప్పడం, ఉదాహరణలివ్వడం వంటి అంశాలు విద్యార్థులు జట్లలో చర్చించాలి.

సమాచార నైపుణ్యాలలో సమాచారాన్ని సేకరించడం, పట్టికలో నమోదు చేయడం, విశ్లేషించడం, నిర్ధారణకు రావడం జరగాలి. విద్యార్థులు వ్యక్తిగతంగా సమాచారాన్ని సేకరించి, జట్లలో విశ్లేషించి, నిర్ధారణకు రావడం జరగాలి.

సమకాలీన అంశాలపై ప్రతిస్పందనలో విద్యార్థులను జట్లుగాచేసి, సమకాలీన అంశాలపై చర్చించుటకు అవకాశం కల్పించాలి. విద్యార్థులు ఒకరి అభిప్రాయాలు మరొకరు పంచుకోవాలి.

## 6. ప్రాజెక్టు పని, పట నైపుణ్యాలు, ప్రశంస, సునిశితత్వం:

ఏదైనా ఒక అంశం గురించి విద్యార్థులకు ప్రాజెక్టు పని ఇవ్వాలి. ప్రాజెక్టు పనిలో సమాచార నైపుణ్యాలు కూడ భాగంగా ఉంటాయి. వివిధ సమాచార నైపుణ్యాల సమాహారమే ప్రాజెక్టుపని. ఉపాధ్యాయుడు అవసరమైన చోట ప్రాజెక్టు పనికి అవకాశం ఇవ్వాలి. ఇది జట్టుపనిగా మాత్రమే చేయాలి.

పట నైపుణ్యాలలో పటాన్ని గీయడం, పటంలో గుర్తించడం, పటాన్ని చదవడం వంటివి విద్యార్థులచే జట్లలో చర్చింప చేయాలి. గుర్తింపచేయాలి.

ఉదా:

పాఠశాల, గ్రామ పటం గీయడం.

భారతదేశ పటంలో ప్రదేశాలను పిల్లలచే గుర్తించడం

భారతదేశ పటంలో సరిహద్దులను పరిశీలించి విశ్లేషించడం.

విద్యార్థులను జట్లుగా చేసి నాగరికత గొప్పతనం, గిరిజన ప్రజల జీవన విధానం భారత దేశ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనం లాంటి అంశాల గురించి విద్యార్థులచే చర్చింప చేయాలి.

## 7. మైండ్ మ్యాపింగ్, పాఠానికి చెందిన ప్రశ్నలు రాయడం:

పాఠానికి చెందిన భావనలకు సంబంధించి విద్యార్థులచే మైండ్ మ్యాపింగ్ ద్వారా చెప్పించడం. నల్లబల్లపై రాయించడం చేయాలి.

ఉదా:




అభ్యసనాన్ని మెరుగు పరచుకోవడం ఎలా? లోని అన్ని ప్రశ్నలకు విద్యార్థులచే వ్యక్తిగతంగా అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయించాలి.

## 8. సామర్థ్యాల వారీగా పిల్లల ప్రగతి నమోదు:

నిరంతర సమగ్ర మూల్యాంకనం ఆధారంగా నిర్వహించే ఫార్మేటివ్ మూల్యాంకనం ద్వారా పిల్లల ప్రగతిని నమోదు చేయాలి. ఇది ప్రతి పాఠం అయిన తర్వాతే ఉపాధ్యాయుడు పిల్లల ప్రగతిని రిజిష్టర్‌లో నమోదు చేయాలి.